తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
15 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :



## నారాయణపేట ఘటనాక్యాంపులు

సందర్శించిన సదరం
ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు
జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14( జనం సాక్షి)**
సదరం క్యాంపులు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదుచేసి ధ్రువపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్‌కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పా ట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు. సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటివరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెలలో 14,16,18 21, 23, 25,28,30 తేదీల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయను న్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటుచేసి పెండెనిగ్స్‌ని పూర్తీ చేయడం జరుగుతుందని తెలి పారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి, పూర్తిచేయడం జరుగుతుం దని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి. డిఎంఅండ్‌హెచ్‌ఓ నాగ నిర్మల, జిజిహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫిలుక ఎవరికీ?

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనా.. ధాన్యం కొనుగోలు పైనా..**



- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- జిల్లాలో రైతులకు ప్రభుత్వం రూ.32 కోట్ల బోనస్ బకాయి
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే






**కొల్చారం, జనం సాక్షి**
గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఉన్న శ్రద్ధ అధికారులకు ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు పై లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొంగోడు, నాయిని జలాల్పూర్, అంశానిపల్లి,వరిగుంతం, అప్పాజీపల్లి, కొల్చారం, పోతంశెట్టిపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మొక్కుబడిగా కొనుగోలు ..మిగతా 2లో

## ఎస్పీని కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

2



అధికారులపై
## కలెక్టర్ ఆగ్రహం

**అభివృద్ధి పనుల పరిశీలన, సమీక్ష**

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 14 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ మంగళ వారం విస్తృత పర్యటన చేశారు. ఈసందర్భంగా మండలంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మరికల్ మండల కాంప్లెక్ లో జరిగిన పంచాయతీ కార్య దర్శులతో మండలంలో కొనసాగుతు న్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలలో మండలం ..మిగతా 2లో



## ఫోన్ల రికవరీ

126 మందికి ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ



6

2



## ప్రతి కేసులో పారదర్శకత తప్పనిసరి

**16న పీయూ 4వ స్నాతకోత్సవ వేడుకలు**
**పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్**

2



## ఎస్పిని కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (జనం సాక్షి): నారాయణపేట జిల్లా జిల్లా నూతన ఎస్పీ డాక్టర్ వినీత్ ను మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసి క్యూటర్లు ఆకుల బాలప్ప, మేనుశ్రీ, ప్రభాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్క అందించి శభాకాక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ న్యాయ వ్యవస్థ మధ్య సత్సంబంధాలు కొనసాగి, కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంలో సమన్వయం కీలకమని అన్నారు. కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు.న్యాయ వ్యవస్థలో పీపీలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వారితో సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రజల నమ్మకం - మన గొప్ప బలం

**ప్రతి కేసులో పారదర్శకత తప్పనిసరి : ఎస్పీ డి.జానకి**

మహబూబ్ నగర్ బ్యూరో 14 (జనంసాక్షి ): మంగళవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సూచనలను సంక్షిప్తంగా వివరిస్తూ, జిల్లా పోలీసు వ్యవస్థలో వాటి అమలు కోసం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మన ప్రధాన లక్ష్యం ప్రజలకు భద్రత, న్యాయం, నమ్మకం కల్పించడం. ప్రతి పోలీసు స్టేషన్ స్థాయిలో పారదర్శకత, క్రమశిక్షణ,సమయ పాలన ఉండాలి,అన్నారు. ఎస్పీ ప్రతి విభాగం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తూ. వారెంట్లు పెండింగ్ ఉన్న వాటిని ప్రాధాన్యతగా అమలు చేసి, ప్రతి వారానికి నివేదిక సమర్పించాలి.సి సి టి యన్ స్ అప్‌డేట్స్ సమయానికి నమోదు చేసి, పెండింగ్ ఫైల్స్, చార్జిషీట్లు పూర్తి చేయాలి. రోడ్ ఆక్సిడెంట్ల కారణాలను లోతుగా విశ్లేషించి, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి.ప్రతి సర్కిల్ స్థాయిలో రోడ్ సేఫ్టీ టీమ్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి.సస్పెక్ట్ రౌడీ షీట్స్ పునర్ విమర్శించి, తిరిగి క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి పెండింగ్ కేసులు, మిస్సింగ్ వ్యక్తులు, సైబర్ నేరాలు పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసు నందు న్యాయం జరిగేలా కృషి చేయాలి.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలతో సమన్వయం కొనసాగిస్తూ, ప్రజా పోలీసింగ్ బలపరచాలి ప్రతి పోలీస్ అధికారి నిజాయితీ, పారదర్శకత, వృత్తి నిబద్ధతతో పని చేస్తే ప్రజల విశ్వాసం స్వయంగా వస్తుంది. మన పని విధానం యూనిఫార్మ్‌కు గౌరవం తెచ్చి, సమాజానికి భద్రత కల్పించాలి అని అన్నారు డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏవో రుక్మిణి భాయ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఐ టి సెల్ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌ల ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 16న పీయూ 4వ స్నాతకోత్సవ వేడుకలు



మహబూబ్ నగర్ బ్యూరో 14 (జనం సాక్షి ): పాలమూరు యూనివర్సిటీలో 4వ స్నాత కోత్సవ వేడుకలు ఈనెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి ఎన్ శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం పాలమూరు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ఈనెల 16న పాలమూరు యూనివర్సిటీలోని ఆడిటోరియంలో నిర్వహించే స్నాత కోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ గౌరవ అధ్యక్షత వహించనున్నారన్ని, ప్రముఖ పారిశ్రామిక వేత మన్నె సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మూడవ స్నాత్ర కోత్సవ కార్యక్రమం నవంబర్ 24, 2002 సంవత్సరంలో జరిగిందని అప్పటి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ ముఖ్య అతిథుగా హాజరయ్యారని తెలిపారు. గవర్నర్ యూనివర్సిటీకి రావడం ఇది రెండోసారి అని గౌరవ డాక్టరేట్ ను గవర్నర్ చేతుల మీదుగా మహబూబ్నగర్ జిల్లా వాసి అయిన మన్నె సత్యనారాయణ రెడ్డికి అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం యూనివర్సిటీకి ఒక మైలు రాయిగా నిలుస్తుందని ఆశ భవం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేష్ బాబు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ప్రవీణ పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో సీపీఆర్ పై అవేర్నెస్ ప్రోగ్రాం



మహబూబ్ నగర్ టౌన్ 14(జనం సాక్షి ): మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా ఆధ్వర్యంలో ప్రొఫెసర్ హెచ్‌ఓడి డిపార్ట్మెంట్ ఆఫ్ అనస్థీషియా డాక్టర్ మాధవి వైద్య బృందం సిపిఆర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారికి సిపిఆర్ చేసే అంశాల ప్రక్రియను వివరించారు. కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ప్రేరణ, RMO– డాక్టర్ జరీనా, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ అల్బీనా, నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనా.. ధాన్యం కొనుగోలు పైనా..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాల ప్రారంభించడం కాదు అని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెంటనే ఖాళీ సంచులు సరఫరా చేయడంతో పాటు ట్రాన్స్పోర్ట్ ఫెసిలిటీ కల్పించి మిల్లర్లను అలర్ట్ చేసి వెంటనే ధాన్యం తూకం వేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రభుత్వం గత రబీ సీజన్లో కొనుగోలు చేసిన సన్నధాన్యం కు సంబంధించి బోనస్ డబ్బులు రూ. 32 కోట్లు జిల్లాలోని రైతులకు బకాయి ఉందని వెంటనే బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గత రబీ సీజన్లో వర్షాలు పడి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అలాంటి సమస్య ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వెంటనే తూకం వేసి మిల్లర్లకు పంపేలా చేయడంతో పాటు తూకం వేసిన డబ్బులకు 48 గంటలు డబ్బులు చెల్లించేలా అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

**పంట నష్టం అంచనాలు రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మంజీరా నది వరదల కారణంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొల్చారం చిలిపి చెడు హత్నూర మండలాలలో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని పంట నష్టం నివేదికలు అందించడంలో వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయాలన్నారు. మంజీరా వరదల కారణంగా, భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25000 ప్రభుత్వం వరంగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగె రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల. శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు, కొల్చారం, వరిగుంతం సహకార సంఘం అధ్యక్షులు మనోహర్, చిన్నారపు ప్రభాకర్, మాజీ సర్పంచులు యాదయ్య, యాద గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి,ముత్యం గారి సంతోష్ నెల్లి కిష్టయ్య , జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, ముత్యం ప్రవీణ్, తలారి దుర్గేష్, వేమారెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

వెనకబడి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. గ్రేడింగ్ పూర్తయిన ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారభించాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలలో మండల పనితీరు మెరుగు పర్చేందుకు అధికారులు,సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.అనంతరం కలెక్టర్ మండలంలోని తీలేరు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగిరం చేయించాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇండ్ల బిల్లుల చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.అయితే లబ్ది దారుల ఆధార్ అప్ డేట్ లేనందున కొందరికి డబ్బులు చెలించడం ఆలస్యం అవుతున్నాయని తెలపగా ఆధార్ అప్ డేట్ లబ్ధిదారులను బ్యాంక్ కు తీసుకెళ్లి ఎం పి సి ఎస్ ఫార్మ్ అందజేయాలని హౌజింగ్ పీడీ శంకర్ కు ఆమె సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించరాదని, పంచాయతీ సెక్రటరీలు ఉదయం 8 గంటల లోపు విధులకు హాజరైనప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ప్రతి పంచాయతీ సెక్రటరీ సమయపాలన పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.పరిశుద్ధ కార్యక్రమాల పై నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులకు తమ తమ గ్రామాల పై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్య పాత్ర అని చెప్పారు. మండల కాంప్లెక్స్ లో మొక్కలు నాటకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్నాయని ఇప్పుడే మొక్కలు నాటాలని సూచించారు.అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ సెంటర్ లో పని చేస్తున్న మొత్తం సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత నెల జరిగిన ప్రసవాల వివరాలు, ఈ డీ డీ నమోదు ను పరిశీలించారు. ప్రభుత్వ దవాఖానాలలోనే ప్రసవాలు చేసుకునే విధంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని? పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేందుకు వెళ్తున్నారా? లేదా? అని ఏ ఎన్ ఎం లను ప్రశ్నించారు.

భారత్ మాల పై ఆరా : భారత్ మాలలో భాగంగా మరికల్ కు సంబంధించి ఎంత మంది భూములను కోల్పోతున్నారని, వాటి వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. భూములు కోల్పోయిన వారిలో ఎంతమంది ద్వారా అక్విటెన్స్ తీసుకున్నారని తహసీల్దార్ ను ప్రశ్నించగా, ఇంకా పెండింగ్ లో ఉన్నాయని తెలిపిన తహసీల్దార్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అత్యవసరం పరిస్థితులలోనే సిబ్బందికి సెలవులు ఇవ్వాలని ఆదేశించారు.భూభారతి లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? వాటిలో ఎన్ని క్లియర్ చేశారు ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి ? అని పెండింగ్ దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ పరిధిలో ఉన్నవాటిని వెంటనే క్లియర్ చేసి వెంటనే పంపాలని ఆదేశించారు.

### పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా

# ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీల

మహబూబ్ నగర్ టౌన్, (జనం సాక్షి ) : శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను అర్పించిన అమర పోలీసుల త్యాగాలకు స్మారకంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న "పోలీస్ ఫ్లాగ్ డే"ను నిర్వహిత్తము మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహించబడుతున్నాయని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, తెలిపారు. "జిల్లాలోని యువత, విద్యార్థులు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు పోలీస్ సేవలు, త్యాగాలు, సమాజ రక్షణలో పోలీసులు పోషిస్తున్న కీలక పాత్రను ప్రతిబింబించేలా తమ ప్రతిభను ప్రదర్శించవచ్చు" అని పేర్కొన్నారు.

**ఫోటోగ్రఫీ విభాగం**

అంశం: పోలీస్ సేవలు, త్యాగాలు లేదా ప్రజా రక్షణ

ఫోటోలు: గరిష్టంగా 3

ఫోటో సైజు: 10– 8 ఇంచులు

**షార్ట్ ఫిలిం విభాగం**

వ్యవధి: గరిష్ఠంగా 3 నిమిషాలు

థీమ్: పోలీస్ సేవలు, కర్తవ్య నిబద్ధత లేదా సమాజ రక్షణ

లిసమర్పణకు చివరిలి తేదీ:23 అక్టోబర్ 2025 సాయంత్రం వరకు

**ఎక్కడ సమర్పించాలి:**

దగ్గరలోని పోలీస్ స్టేషన్లో మీ పూర్తి వివరాలతో పాటు ఫోటోలు మరియు షార్ట్ ఫిలిం (పెన్ డ్రైవ్ రూపంలో) అందజేయాలి.

జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ ఫోటోలు మరియు షార్ట్ ఫిలింలు రాష్ట్రస్థాయి పోటీలకు డీజీపీ కార్యాలయం, హైదరాబాద్ కు పంపబడతాయని ఎస్పీ తెలిపారు.

జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువత అందరూ ఉత్సాహంగా పాల్గొని పోలీస్ అమరవీరుల స్ఫూర్తిని నిలుపుదల చేయాలని ఎస్పీ గారు చెప్పారు

### కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై

# రైతులకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 14(జనం సాక్షి):పత్తి కొనుగోళ్ల కు సంబంధించి సీ సీ ఐ కొత్తగా తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతుల కు అవగాహన కల్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కు సంబంధించి వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల మద్దతు ధరల ను తెలిపే గోడ ప్రతులను మంగళ వారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్ల డుతూ పత్తి కొనుగోళ్ల లో కొత్త యాప్ విధానాన్ని అమ లు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు వారం రోజుల లోపు ఎప్పుడై నా పత్తిని మిల్లులకు తీసుకె ళ్లి విక్రయించుకోవచ్చని ఆమె చెప్పారు. జిల్లాలో ఈ సారి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మార్కె ట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీ.ఎం. సైదులు, డీ.ఎస్.వో బాల్ రాజ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



## బీసీల రిజర్వేషన్ సాధనకై ఈనెల 18న బంద్

- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఛిద్రప్ప ప్రభుగౌడ్



**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** బీసీల రిజర్వేషన్ సాధనకై ఈనెల 18న తలపెట్టిన బందు ను విజయవంతం చేయాలని. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఛిద్రప్ప ప్రభుగౌడ్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ లను రాకుండా అడ్డుకుంటున్న వారికీ గట్టి సమాధానం బి సి కులాలు, తమ కుల వృత్తులను బందు రోజు నిర్వహించకుండా నిరసన తెలిపి కుల వృత్తులు వ్యాపారం, చేయకుండా బంధులో పాల్గొని విజయ వంతం చెయాలనీ బిసిజెఏసి ద్వారా త్వరలో అన్ని బిసికుల సంఘాలతో ఉద్యమ కార్యాచరణ ప్రకటించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాదించే వరకు పోరాటం ఉద్ృతం చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, బి సి సంఘాల నాయకులు కూన వేణు, కుమ్మరి సాయిలు, శ్రీధర్ మహేంద్ర, రమేష్ గౌడ్,పుల్లంగారి సురేందర్, రమేష్, గోకుల్ కృష్ణ, వై బలరాం,కృష్ణ మూర్తి, రాందాస్ కొండల్, అమిదిపురం మహేష్ కుమార్ శ్రీరామ్ వెంకట్, డి సుమన్, మహిళ నేతలు మంగమ్మ, నాగరాణి, మానస, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలలో సభ్యత్వ నమోదు



**చేర్యాల అక్టోబర్ 14 (జనంసాక్షి):** అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో వివిధ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గౌతమి జూనియర్ కళాశాలలో సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి సభ్యత్వ నమోదును చేస్తుందని, ఈ సభ్యత్వ నమోదు ద్వారా విద్యార్థి ఉద్యమాలను, ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాల విద్యార్థులకు తెలియజేసి ఆ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను సంఘటితం చేయడమే మా ఏఐఎస్ఎఫ్ లక్ష్యమని తెలియజేశారు. కళాశాలలో విద్యార్థులకు సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం విద్యార్థి సంఘంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు డ్రగ్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వాటికి దూరంగా ఉండాలని తెలుపుతూ ర్యాగింగ్, ఇవిటీజింగ్,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా మీ భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో కూడిన చదువుకొని అలవర్చుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్, మండల సహాయ కార్యదర్శి పోతుగంటి ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు గీరిక అభినయ్ శ్రీరామ్, పత్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూదం స్థావరం పైదాడి : జిల్లా ఎస్పీ



**పాపన్నపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** పక్కా సమాచారంతో బొమ్మా బొరుసు ఆడుతున్న 12 మంది జూదరులను సోమవారం అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా యూసుఫ్ పేట్ గ్రామ పరిధి లోని ఓ పౌల్ట్రీ ఫారమ్ సమీప ప్రాంతంలో టేకుల బం డ వెళ్లే దారిలో స్థావరం పై ఈ దాడి నిర్వహించారు. వారి నుంచి రూ. 14.049 నగదు, తొమ్మిది చరవాణిలు స్వాధీనం చేసుకున్నారు. చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు వెల్లడించారు.

# ఫేక్ డీపీ ద్వారా సైబర్ మోసం

- రూ.10,3300/- యూపీఐ ద్వారా బదిలీ చేసిన బాధితుడు
- రూ. 3,63000/-, సెలఫోన్ స్వాధీనం
- కీలక నిందితుడి అరెస్ట్
- సైబర్ నేరాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఫేక్ డీపీ (నకిలీ ప్రొఫైల్) ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్న నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ తెలిపారు. నిందితుని వద్ద నుండి ?రూ 3,63,000/-, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని జుడీషియల్ రిమాండ్ కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు. సంగారెడ్డి జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్, హత్నూర పోలీస్, డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (డి4సీ) సంయుక్త ఆపరేషన్‌లో ని వివరాలు జిల్లా ఎస్పీ వివరించారు... బాధితుడు హత్నూర మండలానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆగస్టు 1వ తేదీన సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు రావడంతో చట్టం ప్రకారం హత్నూర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. విచారణ చేపట్టిన సెంట్రల్ క్రైమ్ పోలీసులకు తెలిసినది ఏమనగా ఈ సంవత్సరం జనవరి నుండి ఏప్రిల్ మద్యకాలంలో "డక్ చాట్ క్లబ్ యాప్ అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా అమ్మాయిగా నకిలీ ప్రొఫైల్ తో పరిచయమైన సైబర్ నేరగాడు ప్రేమ పేరుతో మోసం చేస్తూ, బెదిరింపులకు గురిచేస్తూ బాధితుని వద్ద నుండి రూ. 10,33,000/- (పది లక్షల ముప్పై మూడు వేల రూపాయలు) యూపీఐ ద్వారా బదిలీ చేయించాడు. విచారణ ప్రారంభించిన సిసిఎస్ బృందం టెక్నికల్ సాక్ష్యాల ఆధారంగా నిందితుడు సీలం సంజయ్ కుమార్ ను అరెస్ట్ చేయగా, ఇతనికి సహకరించిన మరో నిందితుడు పరారిలో ఉన్నాడు. నిందితులు సీలం సంజయ్ కుమార్ విద్యార్థి, గ్రామం మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరో నిందితుడు గడ్డం ప్రకాశ్ , గ్రామం: మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. (పరారీలో ఉన్నాడు) వివరించారు.



**ఆన్లైన్ పరిచయాలకు దూరంగా ఉండండి.......**

ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో స్నేహాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ధన లావాదేవీలు చేయడం, లేదా నమ్మకం ఉంచడం వంటి చర్యలు మోసాలకు దారి తీయవచ్చని గ్రహించాలని అన్నారు. ఎవరైన ఆన్‌లైన్ మోసం, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేసిగాని, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో గాని ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన ఎన్. వేణుగోపాల్ రెడ్డి (డీఎస్పీ – డి 4సీ సంగారెడ్డి), వి. శివకుమార్ (సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్), మొహమ్మద్ నయీం ఉద్దీన్ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్, జిన్నారం), పి. రాము నాయుడు (సిసిఎస్ ఇన్‌స్పెక్టర్), కె.శ్రీకాంత్ (ఎస్ఐపి, సిసిఎస్ సంగారెడ్డి), సిసిఎస్, డి 4సీ, హత్నూర పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ ప్రశంసించారు.

## చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం



**చేర్యాల అక్టోబర్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన సెట్విన్ వారి ఆధ్వర్యంలో చేర్యాల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం జరిగాయి అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రణీత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు మూడు నెలల ఉంటుందని, ఈ శిక్షణలో ఎమ్మెస్ ఆఫీస్ పూర్తిగా నేర్పించి ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందిస్తామని తెలిపారు. సమయం మధ్యాహ్నం 2 నుండి సంయంత్రం 4:30 వరకు ఉంటుందని ఈ అవకాశం నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగప డుతుందన్నారు. అబివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగంలోకి ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఇటి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు



**న్యాల్ కల్, అక్టోబర్ 14, (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి, గోతి లో పడి ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రమాద స్థలి వద్ద స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామానికి చెందిన నట్కరి పాండు కుమారుడు నట్కరి రమేష్ (28) మంగళవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై అల్లాదుర్గం – మెటల్ కుంట రోడ్డు, మండలంలోని హద్దునూర్ – రుక్మాపూర్ రోడ్డు గ్రామాల శివారు వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై ఏర్పడ్డ ప్రమాదకర గోతులను గుర్తించక పోవడంతో ప్రమాద వశాత్తు గోతిలో వాహనం అదుపుతప్పి రోడ్డు సమీపంలోని గడ్డి పొదల్లో పడిపోయాడు. గుర్తించిన స్థానికులు వెను వెంటనే 108కు, స్థానిక పోలీసులకు సమా చారం అందించారు. వెంటనే 108 వాహనంలో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ప్రస్తుతం క్షతగాత్రుడు నట్కరి రమేష్ (28) ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసు పత్రి ఆరోగ్య సిబ్బంది తెలిపారు. నట్కరి రమేష్ ఓ ప్రవేట్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తుంటాడు.

## మానవత్వం చాటుకున్న యువకులు

### రాంనగర్ కాలనీ సేవా సమితి ద్వారా ఆర్థిక సహాయం



**రేవల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి):** గోపాల్ పేట్ మండలంలోని రాంనగర్ కాలనీకి చెం దిన ద్యారాపోగు రామచంద్రయ్య (41) గత పది హేను రోజుల క్రితం మరణించగా మంగళవారం తన తోటి కాలనీ మిత్రులు చలించిపోయి రాంనగర్ కాలనీ సేవా సమితి వాట్సాప్ వేదికగా ఒకరి కొకరు చర్చించుకుని తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని జమచేసి జమచేసిన 15,000/- ద్యారాపోగు రామాచెంద్రయ్య భార్య విజయ కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని రాంనగర్ కాలనీ సేవా సమితి కమిటీ మెంబర్స్ మనోధైర్యాన్ని ఇచ్చారు.

## పీఈటీ రఫత్ ను పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మద్దూరు మండలం రేబర్తి ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ గా విధులు నిర్వహిస్తున్న రఫత్ గత కొద్ది రోజుల క్రితం హృదయ సంబంధ చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకొన్న జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి మంగళవారం పరామర్శించి విశ్రాంతి తో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, చేర్యాల మాజీ ఎంపీటీసీ బందేల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ నాయకుడు నీలం సన్నీ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఉర్కొండ అక్టోబర్ 14, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన గడ్డం మహేందర్ అనే యువకుడు గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు ఎన్నో సేవా కార్యక్రమలు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి డియన్ఆర్ ఆర్థిక సహాయం

**ఊర్కొండ అక్టోబరు 14, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన గడ్డం మహేందర్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో మండ˘ల నాయకులు ఆరిఫ్ , రవివాల్మీకి, గణేష్, కంఠం విజయుడు, ధార రాజు, గుమ్మడయ్య, పోలె భాస్కర్, దయాకర్, ధార గోపాల్, గుమ్మకొండ శివ, గుమ్మకొండ నాగయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## శుభకార్యానికి మంత్రి దామోదర్‌కు ఆహ్వానం



**రాయికోడు,అక్టోబర్ 14,(జనంసాక్షి):** ఈనెల 31న తన కూతురు నవ్య శ్రీ వివాహ మహోత్సవ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తాజా మాజీ సర్పంచ్, కేదార్నాథ్ పాటిల్ దంపతులు మంగళవారం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజన నరసింహను కలిసి పెళ్లి శుభలేకను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పార్వతి కేదార్నాథ్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,వైస్ చైర్మన్ భీమన్న,నాయకులు ఎం శివకుమార్,డాక్టర్ వెంకటేశం,తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట

### ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అమీన్పూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** పేదల సంక్షేమానికి నాయకులు తోడ్పడాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం పట్ల నరసింహ గౌడ్ ని ఆయన అభినందించారు. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శబరి పాద యాత్ర విజయవంతం కావాలి

### సదాశివాపేట అయ్యప్ప గురుస్వాములు



**సదాశివపేట అక్టోబర్ 14(జనంసాక్షి):** మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ వద్ద సంగారెడ్డి నుండి శబరిమల వరకు పాదయాత్ర చేస్తున్న రాము స్వామి ఆధ్వర్యంలోని స్వాములను సదాశివపేట గురు స్వాములు కలిసి బిక్ష ఏర్పాటు చేసి వారి బాగోగులు తెలుసుకున్నారు. పాదయాత్ర విజయవంతం కావాలని అలాగే ఆరోగ్యం కాపాడుకుంటూ క్షేమంగా శబరి యాత్ర పూర్తి చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గురు స్వామి ,గోనె శంకర్ గురు స్వామి , నాయుడు గురు స్వామి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ గురు స్వామి, రాజు గురుస్వామి, సంక్షయ్ గౌడ్, నందు స్వామి, కార్తీక్ గౌడ్, శ్రావణ్ స్వామి వారి శిష్య బృందం పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శ

- **బాధిత కుటుంబాలకు15 వేలు అందజేసిన నవీన్ గుప్తా**



**శివ్వంపేట అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని వివిధ గ్రామాలలో శివ్వంపేట మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పులిమామిడి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, మీకు అండగా నేనున్నానంటూ ధైర్యం కల్పించి తక్షణ సహాయంగా మూడు కుటుంబాలకు 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. శివ్వంపేట మండల పరిధిలోని బిఖ్యతాండ గ్రామపంచాయతీ పరిధిలో గల సీత్య గిరిజన తాండాకు చెందిన చెందిన మునావత్ రాములు నాయక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నవీన్ గుప్తా అక్కడికి వెళ్లి అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం, అదేవిధంగా భిక్య తండా గ్రామ పంచాయతీకి చెందిన ధనావత్ ధన్ సింగ్ ఆకస్మికంగా మృతించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా నవీన్ గుప్తా 5 వేల రూపాయల ఆర్థిక సహాయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన మన్నె సత్తయ్య అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు, నవీన్ గుప్తా తన వంతు సహాయంగా బాధిత కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందజేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ గుప్త తో పాటు ఆయన సహచరులు, ఆయాల ఆయా గ్రామాల స్థానికులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# చేర్యాల మండల హమాలీ సంఘం నూతన కమిటీ ఎన్నిక




**చేర్యాల అక్టోబర్ 14 (జనంసాక్షి) :** చేర్యాల మండల హమాలీ సంఘం నూతన మండల కమిటీ చేర్యాల పట్టణ కేంద్రంలోని వైశ్య భవనంలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాల స్వామి, సీఐటీయూ చేర్యాల మండల కన్వీనర్ రేపాక కుమార్ ల ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎలుగు రవీందర్, మండల కార్యదర్శిగా దప్పు కిషన్,మండల ఉపాధ్యక్షులుగా శ్రీరాముల మహిపాల్, పిట్టల యాదగిరి,గుజ్జుల క్రిష్ణరెడ్డి, మండల సహాయ కార్యదర్శులుగా ఆవుల క్రిష్ణ మూర్తి, గర్నెపల్లి నర్సింలు,ఎంటే నర్సయ్య,బైర లింగం కమిటి సభ్యులుగా సింగపాకబాలయ్య,బాగోతంలింగం, ఎదుల చందు,చేర్వా సాయిలు, నూకల శ్రీనివాస్, మెడిచెల్మి పర్షరాములు, ఒగ్గురాములు, తదితరులను వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనగా ఎన్నికైన అద్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్న వివిధ గ్రామాల హమాలీ కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తూ,మండలంలో హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రభుత్వం హమాలీలకు ఇచ్చినహామీలను అమలు చేసే వరకు పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. సీఐటీయూ హమాలీ సంఘంను మండలంలో మరింత బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తున్నామన్నారు. హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ రూ.5000 ఇవ్వాలని, గ్రామాల్లో ఐకెపీ సెంటర్ లలో స్థానిక హమాలిలకే అవకాశం ఇవ్వాలని, గ్రామాల్లో వచ్చిన డబుల్ బెడ్రూం ఇళ్లలో హమాలీలకు మొదటి ప్రాదాన్యత ఇవ్వాలని, బస్తా, తాడు మామూళ్లు పెంచాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై రాబోయే రోజుల్లో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

## ఎన్నికల హామీని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- **42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి మోసం**
- **మండల బీసీ సంఘం అధ్యక్షుడు శివరాజ్**



**న్యాల్ కల్, అక్టోబర్ 14, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని విస్మరించిందని, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని, హామీని అమలు చేయలేక స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసిందని మండల బీసీ సంఘం అధ్యక్షుడు బోజగొండ శివరాజ్ (వడ్డీ) అధికార పార్టీ తీరుకు నిరసిస్తూ మండిపడ్డారు. మంగళవారం బీసీ సంఘం జాతీయ నాయకుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంచార్జి తహసిల్దార్ రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ ను అమలు చేసి, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సంగం శ్రేణులు శివకుమార్ యాదవ్, బస్వరాజ్ పాటిల్, మహబూబ్ అలీ, లవేష్ పాటిల్, నర్సప్ప, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ ద్వారా భూమి కొలతలతో సమయం ఆదా

- **డిఫరెంట్ గ్లోబల్ పోస్టింగ్ సిస్టమ్ 2 రోజుల వర్క్ షాపు**

**మహబూబ్ నగర్ టౌన్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో డిఫరెంట్ గ్లోబల్ పోస్టింగ్ సిస్టమ్ అనే అంశంపై 2 రోజుల వర్క్ షాపు నిర్వహించారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన కే అండ్ బీ కన్స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెన్సీ అధినేత జి.భాస్కర్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భూ సర్వేయింగ్ అంశనికి సంబంధించిన నూతన పద్ధతుల ద్వారా కొలతల గురించి వివరించారు. దానితో పాటు అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా భూమి కొలతల గురించి వివరించారు. ఈ పద్ధతుల ద్వారా భూ సర్వే చేయడం సమయం ఆదా చేయుటకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ అధికారి కోటల సందీప్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి షానవాజ్, కార్యక్రమ కో ఆర్డినేటర్లు ఏ భరత్ కుమార్, ఖయూమ్, అధ్యాపకులు రామ్మోహన్, రాహుల్, జగదీశ్, నరేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అనన్య శ్రీను అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి



**మక్తల్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మక్తల్ ప్రాంతానికి చెందిన జాతీయ వాలీ బాల్ ప్లేయర్ పుల్లారి అనన్య శ్రీ ను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. మంగళవారం జూబ్లీహిల్స్ లో ఆయన నివాసంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనన్య సాధించిన సీనియర్ నేషనల్ గోల్డ్ మెడల్, ఎఫ్.ఐ.ఎస్.యూ వరల్డ్ యూనివ ర్సిటీ మెడల్ ఇతర స్థాయిలో సాధించిన మెడల్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూపించారు. ఈ సందర్భంగా అనన్యను ముఖ్యమంత్రి అభినందించి శాలు వాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ తో పాటు తల్లిదండ్రులు పుల్లారి ఆనంద్, వరలక్ష్మి, సోదరుడు ఆదిత్య సౌర్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ ,విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

### – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి):** అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మర ణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రా ఫర్ల కు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, విద్యా ర్థులకు వ్యాస రచన పోటీలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నట్లు జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ ఒకప్రకటన లో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమర వీరుల ప్రాణత్యాగాలను స్మరి స్తూ ఈనెల 21న వారోత్స వాలు నిర్వహించబడు తాయని అన్నారు.ఈ పోటీ లకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనా లని కోరారు. ఇందులో భాగం గా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 25వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10, 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలని సూచించారు.

## ఘనంగా ముగిసిన భాగవత సప్తాహ కార్యక్రమం



**మల్దకల్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొలువైన మల్దకల్ గ్రామంలో శ్రీశేష దాసుల క్షేత్రంలో వారం రోజులపాటు భాగవత పురాణ సప్తాహ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ముగింపు నిర్వహించారు.గద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాయచూరు పట్టణానికి చెందిన ప్రముఖ పండితులు ప్రవచనకర్త బజ్జి జయతీర్థచారి ఆధ్వర్యంలో భాగవత సప్తాహ,పురాణ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగవత పురాణ ఇతిహాసాలు మానవాళికి దారి చూపుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఆయనను సురేంద్ర చారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పండిత దంపతులను స్వామివారి శేష వస్త్రంతో పట్వారి అరవింద్ రావు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పండి తులు అక్షయచారి పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి, శశాంకదాస్, రమేష్,రవి, చంద్రశేఖరరావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమించడమే

### మద్దిలేటికి నిజమైన నివాళులు



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 14 (జనంసాక్షి):** గద్వాల జిల్లా 2వ రైల్వే గేట్ స్తూపం దగ్గర మంగళవారం వివిధ కుల, ప్రజా సం ఘాల, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శుభాన్ , తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ , తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. మన్యంకొండ,పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ బాషా, డెమోక్రటిక్ టీచర్స్ యూనియన్ ఉదయ్ కిరణ్, చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జయమ్మ, సునీత, ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ జిల్లా అధ్యక్షులు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**చారకొండ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఓట్ల చోరీపై సంతకాల సేకరణ చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్,మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్ మాట్లాడుతూ ఓట్ల చోరీ పై సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఓట్ల చోరీపై సంతకాల సేకరణ చేయడం జరిగిందని వారు అన్నారు. సామాజిక న్యాయం కోసం ఓట్ల చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తం గా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరు అండగా నిలవాలని అన్నారు.ఓట్ల సేకరణకు వ్యతిరేకంగా ప్రతి గ్రామాలలో కనీసం వంద సంతకాలైన సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి అంజయ్య,ఆరేళ్ల యాదయ్య,సత్తార్,లక్ష్మణ్, రామకృష్ణ,చింతపల్లి ప్రసాద్, సుధాకర్,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పార్టీ

### అండగా ఉంటుంది

**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి**

**ఊర్కొండ అక్టోబరు 14, (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల మాజి దళిత మోర్చా అధ్యక్షులు గడ్డం మహేందర్ గుండెపోటుతో మరణించడం జరిగింది. కార్యకర్తల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురా లు ఆర్.బాల త్రిపుర సుందరి , జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మృతుడి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేం దర్ కుటుంబానికి బీజేపీ పార్టీ అండగా నిలుస్తుందనీ , అధైర్య పడొద్దు అని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయక లు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



### భక్తుల వీరప్ప పై దాడి చేసిన

## దుండగులను కఠినంగా శిక్షించాలి

- జోగిపేట సీఐ అనిల్ కుమార్ కు వినతి పత్రం
- వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు



**సంగారెడ్డి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** భక్తుల వీరప్ప పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్ప పల్లి నర్సిం లు అన్నారు. మంగళవారం దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జోగిపే ట సీఐ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ... సోమవారం సాయంత్రం తన సొంత గ్రామం వెళుతున్న క్రమంలో జోగిపే ట అల్మాయిపేట జాతీయ రహదారిపై కారును ఆపి ఇద్దరు యువకులు భక్తుల వీరప్ప పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సిఐని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వీరశైవ లింగయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు తోపాటు సమాజ పెద్దలు నాయికోటి రామప్ప , నియోజకవర్గ అధ్యక్షులు ఏ. రేవని సిద్దప్ప, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజి, సదాశివ పేట మండల అధ్యక్షులు నాగేశ్వర్, అశోక్, రవి తదితరులు ఉన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమము

### విజయవంతం చేయాలి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య



**మెదక్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా 152524 పశువులు ఉండగా అందులో 48,909 ఆవు జాతి గేదెలు ఉండగా,103615 గేదె జాతి పశువులు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది 46 బృందాలుగా ఏర్పడి వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఈ నెల 15 తేదీ నుండి వచ్చే వచ్చేనెల 14 తారీకు వరకు మెదక్ జిల్లాలో అన్ని గ్రామాల్లో జరిగే పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గోజాతి, గేదె జాతి పశువులు కలిగిన రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు నెలల పైబడిన గోజాతి, గేదజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా పశువుల సురక్షితంగా ఉంటాయన్నారు.

## కొల్చారం వ్యవసాయ అధికారి పై ఎమ్మెల్యే ఆగ్రహం

**కొల్చారం అక్టోబర్ 14 (జనంసాక్షి):** కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతా కు మారి పనితీరుపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కొల్చారం సహకార సంఘం ఎరువుల లైసెన్స్ రద్దుకు ఎలా సిఫార్సు చేస్తారంటూ వ్యవసాయ అధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో ఎన్నుకోబడ్డ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం యూరియా బస్తాలు ఇస్తే వాటిని తమ అనుమతి లేకుండా విక్రయించారంటూ లైసెన్సు రద్దు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడం ఏమిటని వ్యవసాయ అధికారిని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారి పని తీరు మార్చుకోవాలి అన్నారు. ఇటీవల జరిగిన భారీ వర్షాలు వరదల కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయడంలో కొల్చారం మండల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం మూలంగా కేంద్ర బృందం అత్యధిక విస్తీర్ణంలో పంట నష్టపోయిన కొల్చారం మండలంలో పర్యటించలేదన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారి తన పనితీరును మార్చుకోవాలని సూచించారు.



# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిపై బీసీ సంఘాల ఆగ్రహం

**మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఎక్కడ ఫ్యాక్షనిజం చేశారో ఎమ్మెల్యే నిరూపించాలి**



జడ్చర్ల, అక్టోబర్ 14 (జనంసాక్షి): మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నియోజకవర్గ ప్రజలను ఎప్పుడైనా భయభ్రాంతులకు గురి చేశారా, పేదల, ప్రభుత్వ భూములు ఏమైనా లాక్కున్నారా, ఇసుక మాఫియాను నడిపారా, 3 దఫాలుగా జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసిన గొప్ప నేతగా ఆయనకు పేరు ఉందని, అలాంటి నేత బీసీ అయినందుకు అగ్రకుల అహంకారంతో తట్టుకోలేక పోతున్నారా, ఆయన ఎక్కడ ఫ్యాక్షనిజం చేశారో, మీపై ఎప్పుడు దాడి చేశారో రుజువు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని బీసీ, కుల, మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పై సోమవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిసి, కుల, ప్రజా సంఘాల నాయకులు, ఎర్రశేఖర్ అభిమానులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పై ఆరోపణలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు చింతకుంట రవి నాయక్, మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నరసింహులు ముదిరాజు లు మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యేగా 3 దఫాలుగా చేసిన ఎర్రశేఖర్ సంబండ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేయడంతో పాటు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడారని, ప్రజా సంక్షేమం కోసం పనిచేశారని, తన ప్రయోజనాల కోసం అధికారాన్ని వాడుకున్న దాఖలాలు లేవని ఆయన ఎక్కడ ఫ్యాక్షనిజం చేశారో నిరూపించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజల్లో అందరివాడిగా పేరుపొందిన గొప్ప ప్రజానేత ఎర్రశేఖర్ అని, ఎర్ర శేఖర్ ఫ్యాక్షనిస్టు అని అతను పార్టీలోకి వస్తే తనకు ప్రాణ హాని ఉంటుందని అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, ఇది రాచరిక వ్యవస్థ కాదని ప్రజాస్వామ్య దేశంలో ఇష్టం వచ్చిన పార్టీలో చేరే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అన్నారు. పత్రికా ముఖంగా ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని ఎడల బీసీ, కుల, మైనార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాచారం చారి, లింగంపేట్ శేఖర్, శ్రీనివాస్, బి నిరంజన్, గౌడుగు నరసింహులు, అనిల్, వెంకటేష్, పరుషవేది, గుండు వెంకటయ్య, సత్యం, బిసి, కుల, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**-మండల పశు వైద్యాధికారి మధుసూదన్**

భూత్పూర్ అక్టోబర్ 14(జనంసాక్షి):- పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యకమాన్ని అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు చేపడుతామని ఒక ప్రకటనలో చెప్పారు. ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయక, నడవలేక నీరసిస్తాయన్నారు. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పడిపోతుందన్నారు. వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయకుంటే మరణిస్తాయన్నారు. పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని వైద్యాధికారి మధుసూదన్ కోరారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకా తప్పనిసరి

చారకొండ,అక్టోబర్14 (జనంసాక్షి) : గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకా తప్పనిసరి వేయించాలని పాడి రైతులకు పశువైద్య అధికారి డాక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం పశువైద్యాధికారి ఒక పత్రిక ప్రకటనలో తెలుపుతూ తెలంగాణ పశుసంవర్ధక శాఖ,చారకొండ ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో నేడు అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 శుక్రవారం వరకు నెలరోజుల పాటు,చారకొండ మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు,4నెలలు దాటిన దూడలకు ప్రాణాంతక వ్యాధికి సంబంధించిన రోగాల నివారణ కొరకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ కొరకై లిగాలికుంటు వ్యాక్సిన్"టీకాలు చేయబడుతుంది.కావున పాడిరైతులందరూ తమపాడి పశువులకు టీకాలు వేయించుకోవాలని పాడి రైతులకు సూచించారు.గ్రామాలలో పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య అధికారి ప్రకటనలో తెలిపారు.

## వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం

గట్టు, అక్టోబర్ 14 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో రైతు వేదికలో ఉచితంగా వేరుశనగ విత్తనల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల రైతు నేస్తం లో భాగంగా గట్టు మండలం సంబంధించిన రైతులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతులు ఎక్కువగా పండించే ప్రత్తి పంట విత్తనాలు కొనుగోలులో రైతులు ఎలా స్లాట్ బుక్ చేసుకోవాలి అని సమావేశంలో వ్యవసాయ అధికారులు వివరించారు. అలాగే ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లో సభ్యత్వ నమోదు చేసుకోబడిన రైతులందరికీ నేషనల్ మెషిన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్(ఎన్ఎంఈఓ-ఓఎస్)పథకం కింద 100% సబ్సిడీలో వేరుశనగవిత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, మరియు శాస్త్రవేత్తలు,మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి ,వివిధ గ్రామాలకు చెందిన ఏఈఓలు, పిఎసిఎస్ ఛైర్మెన్ క్యామ వెంకటేశ్వర్లు, గట్టు ఎఫ్ పి ఓ డైరెక్టర్ తిమ్మప్ప మరియు స్టాఫ్, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఉత్పత్తి దారులు, సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకునేటువంటి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బాల కార్మికతను అరికట్టడం

గట్టు, అక్టోబర్ 14( జనం సాక్షి) : గట్టు - ధరూరు మండలాల పరిధిలో పొలాలలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను గుర్తించారు. అనంతరం వారిని సంబంధిత జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. గట్టు మండలం నల్లగట్టు తాండ గ్రామ పరిధిలో పొలంలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను డ్రాపౌట్ గుర్తించిన అధికారులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బాలల హక్కుల గురించి మరియు బాల కార్మికుల చట్టాల గురించి అవగాహన కల్పించారు. బాలలతో పని చేయించడం నేరమని, వారి భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రాజేందర్, శ్రీనివాసులు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు లక్ష్మీదేవి, దస్తగిరి పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

**మండల కేంద్రంలో తెలంగాణ బంద్ గోడపత్రిక ఆవిష్కరణ**

ఉర్కొండ అక్టోబర్ 14, ( జనం సాక్షి ) : బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదని మండల బీసీ జేఏసీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ జేఏసీ ఆదేశానుసారం 42 శాతం రిజర్వేషన్లు సాధించుట కొరకు అక్టోబర్ 18 రోజున తెలంగాణ బంద్ పిలుపునివ్వడంతో దానికి సంబంధించిన వాల్ పోస్టర్ను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వేషన్లు ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని , రిజర్వేషన్లు రక్షించుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్రంలోని బీసీలంతా ఏకమయ్యే సమయం వచ్చిందని తెలంగాణ బంధు కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా బీసీ నాయకులు కదిలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శ్రీనివాసులు, నిరంజన్ గౌడ్, నాయకులు రాజేందర్ గౌడ్, ఆంజనేయులు,రేపాని శ్రీను,పరుశురాములు, సందీప్,శివ, చిన్నా, మల్లేశ్,, ఆంజనేయులు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రఘు ప్రేమ తీర్థుల జయంతి ఉత్సవాలు



నారాయణపేట అక్టోబర్14 (జనం సాక్షి):శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో రఘుప్రేమతీర్థుల 165 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి నిర్మాణ్యం సుప్రభాతం పంచామృతాబిషే కం పుష్పాలంకరణ తులసి ఏర్చన మహానేవిద్యం రథోత్సవం భజన పల్లకి సేవ సర్వసేవ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్వాన్ అనిల్ దేశాయి ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ రఘుప్రేమ తీర్థుల మహిమలను కొని ఆడారు ఈ ప్రాంత భక్తుల మనోవిష్ఠం నెరవేర్చేందుకు లక్ష్మీ నరసింహ సైత రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాంత ప్రజల సుకృతం అన్నారు కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ చారి రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు రాఘవేందర్రావు నరసింహ మంజునాథ జోషి సీతారామారావు ధరణిధర్ జై తీర్థ అనంతరావు శ్రీహరి ప్రహల్లాద అనంత రావు మంజునాథ జోషి తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల షెడ్డును ప్రారంభించిన జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సీరాజ్



మానవపాడు,అక్టోబర్ 14 (జనం సాక్షి) మానవపాడు మండల పరిధిలోని.. ఎ బుడిదపాడు గ్రామానికి చెందిన రమేష్ ఆహ్వానం మేరకు, కోళ్ల షెడ్డు ప్రారంభోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కొర్విపాడు మధు, కాశపోగు శేఖర్, నాగరాజు, దిలీప్, కలుకుంట్ల సుందరాజు, సాగర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కార్మికులకు బట్టల పంపిణీ చేసిన పెరుమాళ్ళ శ్రీనివాస్

చిన్నంబావి అక్టోబర్ 14 జనం సాక్షి : మండల పరిధిలోని పెద్దదగడ, చిన్నంబావి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం చేశారు. మానవ సేవయే! మాధవ సేవ గా భావించి నిత్యం గ్రామ ప్రజల ఆరోగ్యమే పరమవదిగా ప్రజారోగ్యం కోసం పని చేస్తున్న కార్మికులకు తన వంతుగా ప్రతి సంవత్సరం సహాయం చేస్తున్నానని శ్రీనివాస్ అన్నారు. గత ఆరేళ్లుగా మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నంబావి గ్రామపంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ చేయడం జరిగిందని, ఈ సంవత్సరం తన స్వగ్రామమైన పెద్ద దగడ గ్రామ పం చాయతీలో కూడా పనిచేస్తున్న సిబ్బందికి దీపావళి పండుగ కానుకగా బట్టల పంపిణీ చేశామన్నారు. పై రెండు పంచాయతీలలో కార్మికులకు చేదోడుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గంగన్న, వెంకటస్వామి, బాలకృష్ణ,శ్రీనివాసులు, వెంకటలక్ష్మమ్మ, మంగమ్మ, కృష్ణయ్య, బాలస్వామి, పెరుమాళ్ళ తిరుపతి,వెంకటేష్పాల్గొన్నారు.

## మాన్‌దొడ్డిలో భారీ ఇసుక డంప్ సీజ్



రాజోలి, జనంసాక్షి: మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో మం గళవారం భారీ ఇసుక డంపుల ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తుంగభద్ర నది నుంచి అక్రమంగా తరలించిన ఇసుకను గ్రామంలోని పలుచోట్ల అక్రమార్కు లు ఇసుక డంపులను నిల్వ చేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతోందంటూ అధికారులకు ఫిర్యాదు అందడంతో హుటాహుటిన రాజోలి తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆర్ఐ చంద్రకాంత్, మైనింగ్ సిబ్బంది బ్రహ్మానందం రెడ్డి ఆయా చోట్ల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా 60 ట్రాక్టర్ల ఇసుక ట్రిప్పులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేజీబీవీ స్కూల్ నందు స్కావెంజర్ పోస్ట్ కు దరఖాస్తుకు ఆహ్వానం



చారకొండ, (జనంసాక్షి ) మండల కేంద్రంలోని కేజీబీవీ ( కస్తూర్బా గాంధీ ) బాలికల పాఠశాల యందు స్కావెంజర్ గా పనిచేయడానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని ఎంఈఓ ఝాన్సీ రాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కావెంజర్ గా పనిచేయడానికి మహిళా అభ్యర్థుల నుండి విద్యా అర్హతలు టెన్త్ క్లాస్ ఉత్తీర్ణులైన మరియు తగిన ధ్రువ పత్రములతో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.